నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
బుధవారం 1, ఏప్రిల్ 2026 పేజీలు:4



# ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకండి

- మునిసిపల్ కౌన్సిల్ ప్రతినిధులకు ఎమ్మెల్యే మేఘారెడ్డి సూచన
- మునిసిపల్ సిబ్బంది పనితీరు మార్చుకోకుంటే కఠిన చర్యలు తప్పవు
- 55.31 వార్షిక అంచనా బడ్జెట్ కు కౌన్సిల్ ఆమోదం



2 లో..



# వనపర్తిలో బచ్‌పన్ పాఠశాల

- చిన్నారులకు చదువు, సంస్కారంతో పాటు మానవతా విలువలు నేర్పాలి
- సొంత గడ్డపై శ్రీనివాస యాదవ్ కు ఎంతో మమకారం
- బచ్ పన్ పాఠశాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 31:

వనపర్తికి చెందిన గ్రీన్ పార్క్ హోటల్ యజమాని మిరాసిపల్లి శ్రీనివాస యాదవ్ ఉద్యోగరీత్యా హైదరాబాద్ లో స్థిరపడినప్పటికీ తన సొంత గడ్డపై నివసించే చిన్నారులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించే ఉద్దేశంతో బచ్ పన్ పాఠశాలను వనపర్తిలో నెలకొల్పడం హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో మిగతా 2లో..

# రాయపర్తి మండలంలో అభివృద్ధి పనుల జాతర

- ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సుడిగాలి పర్యటన
- అన్నదాతలకు అండగా ప్రభుత్వం
- రైతులకు రోటవేటర్లు, సీడ్ డ్రిల్లర్లు అందజేసిన ఎమ్మెల్యే
- గ్రామ స్వయంపాలనే లక్ష్యం నూతన భవనాలతో
- ముస్తాబైన రాయపర్తి మండలం

రాయపరి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/మచ్చ శ్రావణ్)-మార్చి 31:

పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి రాయపర్తి మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఒకే రోజున నూతన భవనాల ప్రారంభోత్సవం, శంకుస్థాపన మరియు రైతులకు, పేదలకు సంక్షేమ ఫలాల పంపిణీతో మండలం సందడిగా మారింది రాయపర్తి మండలం వెంకటేశ్వరపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. పాలనను ప్రజల మిగతా 2లో..









# వనపర్తిలో బచ్ పన్ పాఠశాల

(మొదటి పేజీ తరువాయి)

తూనికలు కొలతల శాఖలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించిన శ్రీనివాస యాదవ్ సెక్రటేరియట్ లో ప్రత్యేక అధికారి హోదాలో కూడా విధులు నిర్వహించి స్వచ్ఛంద పదవీ విరమణ పొందారని గుర్తు చేశారు. ఈ మేరకు మంగళవారం మునిసిపల్ చైర్మన్ మాధవి రమేష్ తో పాటు శ్రీనివాస యాదవ్ కుమారులు, పాఠశాల యాజమాన్యం కలిసి నూతన బచ్ పన్ పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ల వ్యవధిలో వెయ్యి కోట్లు విద్యావ్యవస్థ బలోపేతం కోసం నిధులు తెచ్చానని, ఇప్పటికే వనపర్తిని విద్యా పర్తిగా ఇక్కడి ప్రజలు పిలుస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో తోడ్పాటును అందిస్తోందని ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ లాంటి అనేక వాటిపై దృష్టి సారించి ప్రతి జిల్లా కేంద్రంలో ప్రత్యేక విద్యాసంస్థలు ఉండేలా చర్యలు చేపట్టిందని గుర్తు చేశారు. అనంతరం వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగులకు పాఠశాల యాజమాన్యం సమకూర్చిన బుక్ మెటీరియల్ ను ఎమ్మెల్యే చేతులమీదుగా విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ క్రాంతి గౌడ్, అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ సతీష్ యాదవ్, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.





# ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ మార్చి 31:

ప్రభుత్వ ఆసుపత్రికి అనారోగ్యంతో వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వైద్యులకు సూచించారు. మంగళవారం కల్వకుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి సంఘ సమావేశానికి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అధ్యక్షత వహించి సభ్యులందరికీ సమక్షంలో కొన్ని ముఖ్యమైన విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. ఎన్‌హెచ్‌ఎంలో భాగంగా అభివృద్ధి సంఘం ఆర్థిక నిధులను సకాలంలో విడుదల చేయాలని, ఏమైనా అత్యవసర సామాగ్రి తో పాటు రిపేర్లు ఏమైనా ఉంటే సకాలంలో చేయించుకొని రోగులకు వైద్యం అందించాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాంకు సూచించారు.ఆస్పత్రి ఆవరణలో పోస్టుమార్టం నిమిత్తం వచ్చే రోగులకు టాయిలెట్ సౌకర్యంతో పాటు సిసి రోడ్లు లేనందున బడ్జెట్ నుంచి వేయించడానికి మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. మొదటి అంతస్తులో గల హాలులో పార్టిషన్ వర్క్ పని మరియు ఆఫీసుకు అవసరమయ్యే సామాగ్రి టేబుల్స్ కుర్చీ , ప్రింటర్ తో పాటు కంప్యూటర్లు కొనడానికి ఎమ్మెల్యే బడ్జెట్ నుంచి 5 లక్షలతో చేసుకోవాలని సూచించారు. ఆస్పత్రిలో కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా పడి ఉన్న 2 ప్రభుత్వ అంబులెన్స్ త్వరితగతిన కండోమినేషన్ చేయించాలని నాగర్ కర్నూల్ dto తో చరవాణిలో మాట్లాడి త్వరగా కొనుగోలు చేయాలని కోరారు.ఆస్పత్రిలో ప్రతి సిబ్బంది వచ్చే రోగుల పట్ల దయతో ప్రేమతో పలకరించి వారి రోగాన్ని , మీ చికిత్స తో నయం చేయించి పంపాలని, డయాలసిస్ నిమిత్తం వచ్చే రోగులను ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని సూచించారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ బిల్లును రద్దు చేస్తూ డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ గా తెలంగాణ శాసనసభలో ప్రకటించడానికి పూర్తి మద్దతు ఇచ్చిన మన ప్రియతమ కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ని ప్రభుత్వాసుపత్రి సిబ్బంది అందరూ శాలలతో సన్మానం చేసి వైద్య విధాన పరిషత్ జేఏసీ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, 22 వార్డు కౌన్సిలర్ రాజేష్ కుమార్ , డి సి హెచ్ ఎస్ డాక్టర్ రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ షేక్ మహబూబ్, డాక్టర్ వసంత దేవి, డాక్టర్ విష్ణు, డాక్టర్ షకీల్ మరియు కాంగ్రెస్ నాయకులు సంజీవ్ కుమార్ యాదవ్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తిలో అభివృద్ధి పనుల జాతర

(మొదటి పేజీ తరువాయి)









ముంగిటకే చేర్చడమే తమ ధ్యేయమని, గ్రామ స్వయంప్రతిపత్తికి ఈ భవనాలు చిహ్నాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు అనంతరం పానిస్ తండాలో పర్యటించిన ఎమ్మెల్యే, అక్కడ నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. తండాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మౌలిక సదుపాయాల కల్పనలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని హామీ ఇచ్చారు రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు సంక్షేమ చెక్కులను అందజేశారు. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు కొండంత అండగా నిలిచే కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపారు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే దిశగా రైతులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన ఆధునిక పనిముట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ముఖ్యంగా రోటవేటర్లు, సీడ్ డ్రిల్లర్లు వంటి అధునాతన యంత్రాలను రైతులకు అందజేస్తూ.. రైతులు ఆధునిక పద్ధతులు పాటించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించాలని పిలుపునిచ్చారు ఈ అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల్లో రాయపర్తి మండల తాసిల్దార్ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక గ్రామ సర్పంచులు, మండల స్థాయి లీడర్లు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు. ఎమ్మెల్యేకు గ్రామాల్లో ప్రజలు మరియు పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు.

# ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకండి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 31:



ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కౌన్సిల్ ప్రతినిధులు పనిచేయాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మున్సిపల్ చైర్మన్ మాధవి అధ్యక్షతన 2026-27 సవరించిన వార్షిక బడ్జెట్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గత ఏడాది 53.85 కోట్ల వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టగా ఈ ఏడాది 55.31 కోట్ల అంచనా తో బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మొత్తం బడ్జెట్లో 10 శాతం నిధులతో మొక్కలు నాటడం, వాటిని సంరక్షించి గ్రీన్ బడ్జెట్ గా కేటాయించినట్లు వారు తెలిపారు. 1/3 వ వంతు బడ్జెట్ ను పురపాలక సంఘంలోని వెనుకబడిన ప్రాంతాలు, అభివృద్ధి చెందని ప్రాంతాలు, మైనారిటీ, బలహీన వర్గాలు నివసించే ప్రాంతాలు, మురికివాడల అభివృద్ధికి వినియోగించనున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా సమన్వయంతో పనిచేసి మునిసిపాలిటీని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. త్వరలో మునిసిపల్ సమావేశం ఏర్పాటు చేసి మునిసిపల్ శాఖలో ఇంజనీరింగ్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది ఎంతమంది ఉన్నారో ఎక్కడెక్కడ విధులు నిర్వహిస్తున్నారు సభ ముందు ఉంచాలని హెచ్చరించారు. రోడ్ల పైన చిరు వ్యాపారం చేసుకునే వారికి నచ్చజెప్పి సమీకృత మార్కెట్ కు పంపించాలని సూచించారు. చైర్మన్ మాధవి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అన్ని వార్డులకు సమాన నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ కిమ్యా నాయక్ కమిషనర్ వెంకటేశ్వర్లు వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# న్యాయవాదులకు రక్షణ చట్టం కవచం లాంటిది

## -వనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి.కిరణ్ కుమార్



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** న్యాయవాదులకు రక్షణ చట్టం కవచం లాంటిదని వనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి. కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయవాదుల సంఘ భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. న్యాయవాదుల రక్షణ చట్టం బిల్లును ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదింప చేయడం అభినందనీయమని అన్నారు. న్యాయవాదులు ఎన్నో రోజుల నుంచి కోరుతున్న అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం అందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి శ్రీధర్ బాబుకి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి లకు వనపర్తి బార్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ఆయన తెలిపారు. న్యాయవాదులపై వరుస దాడులు జరుగుతున్నప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లును బిల్లును ప్రవేశపెట్టడం సంతోషకరమని అందరూ న్యాయవాదులకు ఇది శుభపరిణామం అని అన్నారు.న్యాయవాదుల రక్షణ చట్టం కావాలని అలంపూర్ బార్ సోసియేషన్ నుంచి న్యాయవాదులు పాదయాత్ర చేపడితే వారికి మద్దతుగా వనపర్తి న్యాయవాదులు సంఘీభావం తెలిపి కోర్టు వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్టు గుర్తు చేశారు. న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రభుత్వం ముందుకు వచ్చి రక్షణ చట్టంతో పాటు మరికొన్ని వసతులను కల్పించినట్లు ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ వెంకటరమణ, న్యాయవాదులు మోహన్ కుమార్,తిరుపతయ్య గౌడ్, పురుషోత్తం,కొండా విజయభాస్కర్,షాకీర్ హుస్సేన్, భరత్ కుమార్, శ్రీనివాసులు, వేంకటాద్రి, ఫజల్,బాబా, తిరుపతయ్య, త్రినాథ్ పాల్గొన్నారు.



# రాగివేణు మృతి బాధాకరం

## -ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్** వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన డిసిసి మాజీ జిల్లా కార్యదర్శి రాగి వేణు మృతి చెందడం బాధాకరమని ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ప్రమాదవశాత్తు బాత్రూంలో కింద పడి మృతిచెందగా మంగళవారం ఆయన నివాసానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి వెళ్లి మృతదేహంపై పుష్పగుచ్చం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. రాగివేణు సతీమణి లక్ష్మి, కుమారులు చంద్రశేఖర్, అక్షయ్ కుమార్ లను ఓదార్చి ధైర్యం చెప్పారు. ప్రభుత్వపరంగా, పార్టీ పరంగా ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తనను సంప్రదించాలని వారికి సూచించారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి నందిమల్ల యాదయ్య, మాజీ డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, పీసీసీ డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ చుక్క జయశ్రీ రాజు,బి.కృష్ణ, ఎస్ ఎల్ ఎన్ రమేష్, లక్కాకుల సతీష్, బ్రహ్మం చారి, వాకిటి ఆదిత్య, జర్నలిస్ట్ శ్రీనివాస్ యాదవ్, యాపర్ల రామ్ రెడ్డి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మడిపల్లి, తొర్రూర్ రూరల్ (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 31:**
మడిపల్లి గ్రామానికి చెందిన అల్లం నర్సింహ (85) అనారోగ్య సమస్యల వల్ల ఇటీవల మరణించారు.. విషయం తెలుసుకున్న తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడిపల్లి గ్రామ మాజి ఎంపిటిసి జక్కా మహబూబ్ రెడ్డి, మరియు జక్కా ఇంద్రసేన రెడ్డి 25కేజీల బియ్యం మరియు 3000 రూపాయల నగదుని బాధిత కుటుంబానికి అందజేశారు..

**అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి...**

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు టిపీసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి సహకారంతో అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో వారితో పాటు మడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెన్నం సోమిరెడ్డి, మాజీ సర్పంచ్ రావుల వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ గడిల మాధవి సాయిలు,మడిపల్లి గ్రామ 2వ వార్డు మెంబర్ మహంకాళి సంపత్, రావుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ చర్లపల్లి వెంకటరమణ ,మడిపల్లి గ్రామ ప్రధాన కార్యదర్శి వల్లంల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, తొర్రూర్ పట్టణ నాయకులు తూర్పాటి రాంబాబు , యాకూబ్, వేర్పుల వెంకన్న, ఏర్పుల మంజుల, దేవేందర్ బానోత్ , మీన రెడ్డి,బుచ్చి రెడ్డి ,వేర్పుల హరీష్ , మస్తాన్,కిన్నెర గురవయ్య, అల్లం రామారావు, పస్తమ్ బిక్షం అబ్బనపురి వెంకట చారి,యర్రం రాజు,నడిగడ్డ మధు,తదితరులు పాల్గొన్నారు.

# ఎల్పీజీ గ్యాస్‌పై అదనపు వసూళ్లు అరికట్టాలి: వేముల మారయ్య



**హైదరాబాద్, మార్చి31(నేటి ఫోకస్ న్యూస్):** ఎల్పీజీ గ్యాస్ ధరల పేరుతో పెట్రోల్ బంకుల్లో జరుగుతున్న అదనపు వసూళ్లను వెంటనే అరికట్టాలని ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య డిమాండ్ చేశారు. చట్టవిరుద్ధంగా గ్యాస్ రేట్లు పెంచి ఆటో కార్మికులు, సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.అంతర్జాతీయ క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతున్నప్పటికీ, ఆయిల్ కంపెనీల అనుమతి లేకుండా కొందరు బంక్ యజమానులు ఎల్పీజీ మీటర్‌పై రూ.30 నుంచి రూ.40 వరకు అధికంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఇది పూర్తిగా చట్ట విరుద్ధమని పేర్కొన్నారు.ఈ పరిస్థితి వల్ల ఆటో డ్రైవర్లు ఆర్థికంగా నష్టపోతున్నారని, వెంటనే సంబంధిత అధికారులు తనిఖీలు చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వేముల మారయ్య కోరారు.

# ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

## -ఎంపీడీవో రవీంద్రబాబు సేవలు చిరస్మరణీయం.
## -శేష జీవితం ప్రజాసేవకు అంకితం చేయాలి.
## -ఎమ్మెల్యే మేఘారెడ్డి.



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** వనపర్తి ఎంపీడీవో రవీంద్రబాబు సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే మేఘారెడ్డి కొనియాడారు. మంగళవారం ఆయన పదవీ విరమణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని, తమ శేష జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేయాలని కోరారు. అనంతరం రవీంద్రబాబు దంపతులకు శాలువాతో ఘన సత్కారం చేశారు. కార్యక్రమంలో సీఈఓ యాదయ్య, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, కొత్తకోట మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్, పి ఆర్ టి యు నాయకులు వరప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య వృత్తిలో నర్సుల పాత్ర కీలకం

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మార్చి 31**



నర్సింగ్ వృత్తి నిష్కల్మషమైన మనసుకు, నిస్వార్థమైన సేవలకు ప్రతీక అని డీ సీ హెచ్ ఎస్ డాక్టర్ చింత రమేష్ పేర్కొన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ మిద్దె పాక హేమలత పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు, ఇతర వైద్య సిబ్బంది హేమలతను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డి సి హెచ్ ఎస్ మాట్లాడుతూ.. వైద్య రంగంలో నర్సుల కొరత తీవ్రంగా ఉందన్నారు. నర్సులు బాధ్యతగా, క్రమశిక్షణ, అంకిత భావంతో పని చేస్తూ రోగులకు సేవలందిస్తున్నారని కొనియాడారు. వైద్య వృత్తిలో నర్సుల పాత్ర చాలా కీలకమని చెప్పారు. రోగుల సంరక్షణ, భద్రతను మెరుగుపరచడం ద్వారా ఆరోగ్య సంరక్షణను మానవీకరించడంలో నర్సులు కీలకపాత్ర పోషిస్తారన్నారు. సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ హేమలత వృత్తికి హుందాతనాన్ని, గౌరవాన్ని తీసుకువచ్చేలా విధులు నిర్వహించిందని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ గిరి ప్రసాద్, డాక్టర్ శంకర్, డాక్టర్ అనిల్, వైద్యాధికారి డాక్టర్ నందనాదేవి, డాక్టర్ మీరాజ్, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మానస, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజపేట వాసికి నాంపల్లి కోర్టులో అరుదైన గుర్తింపు

## -అభినందనలు తెలిపిన బాల్యమిత్రుడు విట్టా శశివర్ధన్‌రెడ్డి



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** వనపర్తి మండలం రాజపేట గ్రామానికి చెందిన యువ న్యాయవాది బాలరాజు గౌడ్ కు అరుదైన గుర్తింపు లభించింది. హైదరాబాద్ నాంపల్లి క్రిమినల్ కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఓ మారుమూల ప్రాంతం నుంచి వెళ్లి హైదరాబాద్ లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నిక కావడంతో తన స్వగ్రామమైన రాజపేట తో పాటు వనపర్తి జిల్లా కేంద్రంలో పలువురు హర్షం వ్యక్తం చేశారు. అలాగే బాలరాజు గౌడ్ బాల్యమిత్రుడు విట్టా శశివర్ధన్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## ఇసుక అక్రమ రవాణాపై పోలీసుల చర్య - రెండు ట్రాక్టర్లు సీజ్

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మార్చి 31**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వాగుల నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేసిన ఘటన మండల పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై ప్రమోద్ కుమార్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని పోచారం గ్రామ శివారులో పోలీసులు ఉదయం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా ఇసుకతో వెళ్తున్న రెండు ట్రాక్టర్లు కనిపించాయి.

వివరాలు పరిశీలించగా, సూర్యాపేట జిల్లా తుంగతుర్తి ప్రాంతానికి చెందిన కర్నాల కుంట తండాకు చెందిన బానోతు గోపాల్, అలాగే పెద్దవంగర మండలం రెడ్డికుంట తండాకు చెందిన బానోతు యాకుబ్లు ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే పోలీసులు రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## విద్యార్థినుల ముఖాల్లో చిరునవ్వులు మెరిపించిన రోటరీ సేవలు



**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మార్చి 31**

రోటరీ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలతో విద్యార్థినుల ముఖాల్లో చిరునవ్వులు మెరవడం ఆనందకరమని మండల విద్యాశాఖాధికారి బుదారపు శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ ఆధ్వర్యంలో 8 మంది విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్ చేతుల మీదుగా ఈ సైకిళ్లను అందజేశారు. దూర ప్రాంతాల నుంచి పాఠశాలకు వచ్చే బాలికలకు సైకిళ్లు ఎంతో ఉపయోగకరమని, వీటి ద్వారా వారి విద్యాభ్యాసం సులభతరం అవుతుందని ఎంఈఓ పేర్కొన్నారు. సమాజ సేవలో రోటరీ క్లబ్ వంటి స్వచ్ఛంద సంస్థలు ముందుండి పనిచేయడం అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనపురం వినోద్, రోటరీ క్లబ్ ప్రతినిధులు కన్నా శ్రీనివాస్ రావు, పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు రాజలింగం, దుర్సోజు స్వాతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మితో మహిళలకు రూ.10 వేలకోట్ల ప్రయోజనం

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మార్చి 31**

ఆర్టీసీ బస్సుల్లో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు ఉచిత ప్రయాణం ద్వారా ప్రయోజనం పొందారని వెల్లడించారు. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.10 వేల కోట్ల ప్రయాణ ఛార్జీల ఆదాపై డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండులో సమావేశం నిర్వహించారు. ఎంఈఓ మహంకాళి బుచ్చయ్యతో కలిసి డీఎం మాట్లాడుతూ .... మహాలక్ష్మి పథకం ద్వారా 290 కోట్ల మహిళలకు రూ.10 వేల కోట్ల విలువైన ఆర్థిక ప్రయోజనం లభించిందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం తెలంగాణలో మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాన్ని (మహాలక్ష్మి) ప్రారంభించిందన్నారు. దీనిద్వారా కుటుంబాల బంధుత్వాలు పెరిగాయని, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. ఈ పథకం రెండేన్నరేళ్లు విజయవంతంగా పూర్తి చేసుకుని మహిళా సాధికారతకు దోహదపడుతోందన్నారు. ప్రభుత్వం కష్టాల్లో ఉన్నా, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఈ పథకాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. మహాలక్ష్మి పథకాన్ని ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ సంస్థ విజయవంతంగా కొనసాగిస్తుందని వివరించారు. ఈ పథకం ద్వారా మహిళలందరూ ఎంతో సంతోషంగా.. ఎంతో ఆనందంగా ఉన్నారని హర్షం వ్యక్తం చేశారన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ టి ఐ రజిత రెడ్డి, ఎస్ఎం మల్లికార్జున్, ఏడిసిలు ప్రయాణికులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మతు పూర్తికాక ప్రమాదాలు



## -ద్విచక్ర వాహనాలు జారిపడి పలువురికి తీవ్ర గాయాలు

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మార్చి 31**



వరంగల్-- ఖమ్మం జాతీయ రహదారి మృత్యుదారిగా మారుతున్నా జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ (ఎన్ హెచ్ ఏ ఐ) అధికారులు స్పందించడంలేదు. దాని నిర్వహణ అధ్వానంగా మారుతోంది. రోడ్డు మరమ్మత్తులో భాగంగా ఇటీవల వెలికట్ట గ్రామ శివారులో మూడు కిలోమీటర్ల మేర జాతీయ రహదారి పనుల నిర్వహణలో భాగంగా రోడ్ మిల్లింగ్ పేరిట పై పొరను తొలగించారు. సాధారణంగా హైవేలపై రోడ్డు ఎత్తు పెరగకుండా చూడటానికి లేదా పాత బీటీ పొర దెబ్బతిన్నప్పుడు కొత్తది వేయడానికి ముందు ఈ ప్రక్రియను చేపడతారు. లేయర్ తొలగించినప్పటికీ పది రోజులుగా తిరిగి కొత్తవి వేయకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. వెలికట్ట శివారు దాబా సమీపంలోని ఇటుకల బట్టి ఎదురుగా జాతీయ రహదారి లేయర్ తొలగించడంతో ఎగుడు దిగుడుగా ఉండి వాహనదారులు గాయాల పాలవుతున్నారు. ఇప్పటికీ సుమారు 40 మంది వరకు గాయాల పాలయ్యారు. సుమారు పదిమంది ప్రాణాపాయ స్థితికి వెళ్లారు. ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి రూ . వేలల్లో సమర్పించుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది. ఐదేళ్లకోసారి కొత్త లేయర్ వేయాల్సి ఉన్నా అధికారులు, నిర్మాణసంస్థ యజమానులు పనులు చేయట్లేదు. గుంతలు పడినప్పుడు మరమ్మతులు చేసి వదిలేయడంతో ప్రమాదాలకు కారణమవుతోంది. రహదారి అధ్వాన పరిస్థితులకు వాహనాల డ్రైవర్ల నిర్లక్ష్యం తోడవడంతో పలువురి ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి.



జాతీయ రహద రి కావడంతో భారీ నుంచి అతి భారీ వాహనాలతో రద్దీగా ఉంటుంది. ఈ జాతీయ రహదారి వెంట కార్లు, బస్సులు, ద్విచక్ర వాహనాలు, భారీ వాహనాలు తిరుగుతుంటాయి. ఈ లేయర్ తొలగింపు వల్ల ఏమరపాటుగా డ్రైవింగ్ చేసే ద్విచక్ర వాహనదారులు తీవ్ర గాయాల పాలవుతున్నారు. స్థానికుడు పడిదల మధుకర్ రావు మాట్లాడుతూ...జాతీయ రహదారి పై లేయర్ తొలగింపుతో వాహనదారుల ప్రయాణం ఇబ్బందికరంగా మారింది. పనులు నత్త నడకన సాగడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వ్యక్తిగత పనుల నిమిత్తం తొరూరుకు వచ్చే వాహనదారులు కిందపడి ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. ఎన్ హెచ్ అధికారులు స్పందించి పనులు సకాలంలో పూర్తి చేయాలని, ప్రమాదాలు నివారించాలని కోరారు

# సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలి

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మార్చి 31**




ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని, విరమణ అనంతరం సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలని ఎస్ టీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరవి సుధాకరాచారి పిలుపునిచ్చారు. తొర్రూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు సిహెచ్ ప్రభాకర్ రావు పదవీ విరమణ కార్యక్రమం మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఎస్టీయూ సంఘ ప్రతినిధులు, సహచర ఉపాధ్యాయులు, స్థానికులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. హెచ్ ఎం జెల్ల లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సుధాకరాచారి మాట్లాడుతూ.... పదవి విరమణ ఉద్యోగానికి మాత్రమేనని శేష జీవితం కుటుంబంతో గడిపేందుకు, సామాజిక సేవకు అంకితం చేయాలని కోరారు. ప్రభాకర్ రావు అంకితభావం గల ఉపాధ్యాయుడు అని, విధి నిర్వహణలో క్రమశిక్షణగా మెలిగేవాడని తెలిపారు. ఉద్యోగ ధర్మాన్ని మూడు దశాబ్దాలకు పైగా త్రికరణ శుద్ధితో నిర్వహించారని గుర్తు చేశారు. అంకిత భావంతో పనిచేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు, ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని తెలిపారు. ఉపాధ్యాయుడు పేద బిడ్డల అభ్యున్నతికి కృషి చేయాలని, ఆ కోవలోనే ప్రభాకర్ రావు అంకితభావంతో పనిచేశాడని కొనియాడారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు గన్నోజు ప్రసాద్, మండల శాఖ బాధ్యులు శ్రీనివాస్ ప్రతినిధులు చంద్రమౌళి, సంపత్, హైమావతి, లక్ష్మణరావు, భాగ్యలక్ష్మి , రజిత దేవీ, సీనియర్ ఉపాధ్యాయుడు బ్రహ్మారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.